

# మరోసారి రైతుల ఆందోళన బాట

- చండీగఢ్‌కు పోటెత్తిన వేలాది కర్షకులు
- డిమాండ్ల సాధనకు మూడు రోజుల ఆందోళన
- ముందు జాగ్రత్త చర్యగా సరిహద్దుల మూసివేత

చండీగఢ్, నవంబర్ 26: ఢిల్లీలో రైతుల మహా ధర్నా తరహా ఆందోళన చండీగఢ్‌లో ప్రారంభమైంది. తమ డిమాండ్ల సాధనకు చండీగఢ్‌కు వేలాది మంది రైతులు పోటెత్తారు. దీంతో ముందు జాగ్రత్తగా సరిహద్దులను మూసివేశారు. పంటలకు కనీస మద్దతు ధర, ఇతర డిమాండ్లు నెరవేర్చుకోవడానికి 12 రైతు సంఘాలతో ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపు మేరకు రైతులు మూడు రోజుల ఆందోళనకు సిద్ధ పడ్డారు. ప్రధాని మోదీ తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలపై దేశవ్యాప్తంగా అన్నదాతలు జరిపిన 'ఢిల్లీ ఛలో' ఆందోళన మూడో వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన మూడు రోజుల ఆందోళనలో భాగంగా ఆదివారం చేపట్టిన 'చండీగఢ్ చలో' కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో రైతులు చండీగఢ్ శివారుకు చేరుకున్నారు.

### అవసరమైతే ఎన్ని రోజులైనా నిరసన

రైతు ఆందోళనలో భాగంగా ఆయా రాష్ట్రాల రాజ్‌భవన్ ముందు నిరసనలు జరిపి గవర్నర్‌లకు వినతిపత్రాలు సమర్పించాలని ఎస్‌కేఎం పిలుపునిచ్చింది. దానిలో భాగంగా పంజాబ్ ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు వినతిపత్రాలు సమర్పించడానికి రైతులు సిద్ధమయ్యారు. వేలాది మంది రైతులు ట్రాక్టర్లు, కార్లు, మోటారు సైకిళ్లపై పంజాబ్ సరిహద్దు మోహాలి, హర్యానా సరిహద్దు పంచ్‌కుల వద్దకు చేరుకున్నారు. వీరిలో పురుషులు, మహిళలే కాక బాలురు, బాలికలు, స్కూల్, కాలేజీ విద్యార్థులు కూడా ఉన్నారు. చండీగఢ్‌లో పెద్దయెత్తున ర్యాలీ నిర్వహించి తీరుతామని హెచ్చరించారు. అసరమైతే తాము ఎన్ని రోజులైనా ఇక్కడ ఉండటానికి సిద్ధపడే వచ్చామని వారు పేర్కొన్నారు.

### భారీగా పోలీసుల మోహరింపు

అయితే ముందు జాగ్రత్త చర్యగా పంజాబ్, చండీగఢ్, హర్యానా సరిహద్దుల్లో పెద్దయెత్తున మోహరించిన పోలీసులు వారు చండీగఢ్‌లోకి చేరకుండా సరిహద్దులను మూసివేశారు. కాగా, రైతులు మొహాలీలోని గురుద్వారా ఆంబ్ సాహిబ్ వద్దకు చేరుకుని సోమవారం చండీగఢ్ వైపు ర్యాలీగా వస్తారని భావిస్తున్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో చండీగఢ్‌లో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. ప్రజలు ముందు జాగ్రత్తగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు.

# సెల్ఫ్ డ్రైవింగ్ ట్యాక్సీ సూపర్!

- అమెరికా అనుభవాన్ని పంచుకొన్న భారత చెఫ్ నేహా



న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికాలో సెల్ఫ్ డ్రైవింగ్ ట్యాక్సీ బుకింగ్, రైడింగ్ అనుభవాన్ని భారత్‌కు చెందిన చెఫ్ నేహా దీపక్ షా తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకొన్నారు. 'నా మొదటి డ్రైవర్ లెస్ సెల్ఫ్ డ్రైవింగ్ ట్యాక్సీ' అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాసుకొచ్చిన ఆమె.. ఇది తనకు సరికొత్త అనుభూతి ఇచ్చిందని అన్నారు. ఉబర్ యాప్ మాదిరిగానే ఉండే ఒక యాప్ ద్వారా శాన్‌ఫ్రాన్సిస్కోలో తాను ఈ ట్యాక్సీ బుక్ చేశానని, క్యాబ్ వచ్చిన తర్వాత అదే యాప్‌తో కారు డోర్లను అన్‌లాక్ చేశామని వీడియోలో వివరించారు. ఈ సెల్ఫ్ డ్రైవింగ్ కారు తనకు 'టార్జాన్:ది వండర్ కారు' సినిమాను గుర్తు చేసిందని నేహా దీపక్ షా ఈ సందర్భంగా తన ఆనందాన్ని పంచుకొన్నారు. కాగా, నేహా పోస్టు చేసిన ఈ వీడియోకు 1.4 కోట్ల వీక్షణలు వచ్చాయి. నెటిజన్లు పలు విధాలుగా స్పందించారు. 'సెల్ఫ్ డ్రైవింగ్ కారుపై విశ్వాసం లేని వారు అలా చేయలేరు' అని ఒకరు, 'మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసేందుకు ఇది సురక్షితం' అంటూ మరొక యూజర్ కామెంట్ చేశారు.

# తిరుగుబాటు గ్రూపుతో త్వరలో శాంతి ఒప్పందం

- మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ వెల్లడి



ఇంఫాల్, నవంబర్ 26: ఇంఫాల్ లోయ కేంద్రంగా పనిచేసే ఓ తిరుగుబాటు గ్రూపుతో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నదని, త్వరలో వారితో ఒక శాంతి ఒప్పందం చేసుకొంటామని మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ ఆదివారం వెల్లడించారు. శాంతి చర్చలు తుది దశలో ఉన్నాయని పేర్కొన్న ఆయన.. ఆ గ్రూపు పేరు ఏంటో మాత్రం వెల్లడించలేదు. ఈ ఏడాది మే 3న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రెండు జాతుల మధ్య ఘర్షణలు ప్రారంభమైన తర్వాత ఇటువంటి శాంతి చర్చలు చేపడుతున్నట్టు ప్రభుత్వం అధికారికంగా చెప్పడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, నిషేధిత యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్(యూఎన్‌ఎల్‌ఎఫ్)తో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతున్నదని అంతకుముందు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మైతీ, కుకీ వర్గాల మధ్య ఘర్షణలతో గత కొన్ని నెలలుగా మణిపూర్ అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ఈ హింసాకాండలో ఇప్పటి వరకు 180 మందికి పైగా మరణించగా, ఇంకా వందల సంఖ్యలో ప్రజలకు గాయాలయ్యాయి.

# ఓఎల్‌ఎక్స్ నిందితుడు అరెస్టు



హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఓఎల్‌ఎక్స్ ద్వారా మోసగించిన నిందితుడిని తెలంగాణ సీఐడీ పోలీసులు ఢిల్లీలో అరెస్టు చేశారు. 2016లో హ్యూందాయ్ వెర్నా కారును అమ్ముతానంటూ ఓఎల్‌ఎక్స్ వెబ్‌సైట్‌లో వినోద్‌కుమార్ అనే వ్యక్తి దుబాయ్ పౌరుడిగా, అల్-హుస్సేన్ పేరుతో ప్రకటన ఇచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అద్నాన్ నజీబ్ దానిని కొనుగోలు చేసేందుకు ఒప్పుకున్నాడు. రూ.3.50 లక్షల కారును రూ.93,200కు వినోద్ బేరం పెట్టాడు. డబ్బు చేతికి అందిన తర్వాత, కారు ఇవ్వకుండా వినోద్‌కుమార్, అతని స్నేహితుడు మహేశ్ ఉడాయించడంతో సయ్యద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులపై చార్జిషీటు వేయగా, వారు కోర్టుకు హాజరువడం లేదు. దీంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. సీఐడీ ఏడీజీ మహేశ్ భాగవత్ ఈ కేసును ఎన్‌బీడబ్ల్యూ ఎస్పీ రాంరెడ్డికి అప్పగించారు. ఆయన బృందం ఢిల్లీకి వెళ్లి నిందితుడు వినోద్‌కుమార్ అలియాస్ అల్-హుస్సేన్‌ను అరెస్టు చేసి, కోర్టుకు అప్పగించారు. నిందితుడిని పట్టుకున్న సిబ్బందిని ఏడీజీ మహేశ్ భాగవత్ అభినందించారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | No.10288 of2021 on 17.03.2022 and criminal Appeal No. 156/2015 on the file of Hon'ble II Additional District & Sessions Court at Sangareddy, Appeal was closed on 13.04.2022 basing on the Hon'ble High Court of Telangana Quash orders in Criminal petition No.10288 of 2021 dated: 17.03.2022. Aggrieved by the same some third party without any right or interest had filed a special leave petition (Crl) Dairy No: 19907 of 2023 on the file of Hon'ble supreme Court of India and the same has been dismissed by the Hon'ble supreme Court on 31.10.2023 |
| 15 | 43-MEDCHAL | CH. MALLA REDDY | 973/2022, PS:Dundigal, Dundigal Hon'ble VIII Metropolitan Magistrate, Medchal | 342,353,201, 203,504,506, 379 r/w 34IPC Allegation in the complaint was wrongful confinement, Assult, False Information Insult, Criminal Intimidatation & theft. | -Nil- | -Nil- |
| 16 | 45-QUTUBULLAPUR | KUNA PANDU VIVEK ANAND | 1) Cr.No: 850/2020 Pet Basheerabad Police Station CC No:30/22 IX Additional Metropolitan Magistrate Medchal<br>2) FIR No: 328/2023 Suraram Police Station, Suraram VIII Additional Metropolitan Magistrate Aithvelly, Medchal | Sec.U/s 324, 506, 504 (r/w) 34 of IPC Dispute during elections<br>Sec.323, 504 of IPC Dispute during Media Debate | -Nil- | -Nil- |
| 17 | 49-LAL BAHADUR NAGAR | DEVI REDDY SUDHIR REDDY | STC No.7026 of 2022 before Judicial Magistrate No.VI, Madurai | C.R.P.C. Sec.200 I.P.C. Sec.499,500 Defamation | -Nil- | -Nil- |
| 18 | 50-MAHESHWARAM | PATLOLLA SABITHA INDRA REDDY | 1) RC 19(A)/ 2011-CBI/ HYD, CbI ACB, Hyderabad, Kendriya Sadan, Koti Hyderabad CC No: 26/2013 Principal Judge for CBI Cases Hyderabad<br>2) ECIR No. 09/HZO/2011 S.C.No.02 of 2018 Principal Special Judge for TRAIL of CBI cases-cum-Special Court under the prevention of money aundering Act-2002 at Nampally, Hyderabad.<br>3)RC.19(A)/2011-CBI-HYD, CBI, ACB Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad. CC.No:27/2013 Principal Judge for CBI Cases, Hyderabad<br>4)RC.19(A)/2011-CBI-HYD, CBI, ACB, Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad CC.No:12/2013 Principal Judge for CBI Cases, Hyderabad<br>5) RC.17(A)/ 2009-CBI/ HYD,CBI,ACB, Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad. CC 01/2012, Principal Judge for CBI Cases, Hyderabad | U/s 120-B r/w 420 of IPC and Sec.13(2) r/w 13(1)(d) of P.C.Act, 1988, Criminal conspiracy, cheating, Criminal misconduct by a public servant<br>ED-U/ 4 r/w 3 of PMLA 2002. Money laundering.<br>120-B ,420, 409 of IPC and Sec.13(2) r/w 13(1) (c) & (d) of P.C.Act,1988 Criminal conspiracy, Cheating Criminal misconduct by a public servant<br>120-B r/w 420, 420, and Sec.13(2) r/w 13(1)(c) & (d) of PC Act,1988 Criminal conspiracy, cheating criminal misconduct by a public servant<br>120-B r/w 409, of IPC and Sec.13(2) r/w 13(1) & (d) of PC Act-1988. Criminal Conspiracy, Criminal misconduct by a public servant | -Nil- | -Nil- |
| 19 | 51 RAJENDRA NAGAR | TOLKANTI PRAKASH GOUD | FIR No:87/2010 of Dharmabad Police Station, Nanded District, Maharastra State RCC No. 45/2023 Dharmabad Court Nanded District Maharastra | Sec.353,324,323 ,336,337,504,506,109 r/w 34 IPC Accused persons who are in MCR when the police persons requested them to boarding police vehicles for shifting them to Central Jail, Aurangabad all accused with common intention abused in filty language. | -Nil- | -Nil- |
| 20 | 53-CHEVELLA (SC) | KALE YADAIAH | Crime No. 46/2010-PS Two Town thirumala, Chittoor District CC.No: 2297/22 IV Addl.JMFC Chittoor | Under Section 408, 419, 420, 120(B) of Indian Penal Code. R/w 34 IPC<br>Allegation of Misappropriation Aarjitha Seva Tickets in Thirumala Tirupati Devasthanams, Thirupati, Chitoor District | -Nil- | -Nil- |
| 21 | 56-TANDUR | ROHITH REDDY @ ROHITH PANJUGULA | 1) CC No: 281/2022 Special Judicial Magistrate of First Class for Excise at Hyderabad<br>2) CC.No:83 of 2021 (previsouly CC | Section 188 of IPC Deliberate disobedience of an order that is duly promulgated by a public servant empowered by law to do.<br>Section 138 of Negotiable Instruction Act | -Nil- | -Nil- |